


# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

గురువారం | 20 | జూలై | 2023 | పేజీలు : 8


## జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా

# అత్యుత్తమ సేవలను అందించారు



- ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పటిష్ట చర్యలు
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
- జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్‌లకు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న
- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి

పెద్దపల్లి, జూలై19 (మనం ప్రతినిధి) : జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ,అదనపు కలెక్టర్ లు అత్యుత్తమ సేవలనేందించారని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీ నేపథ్యంలో టిఎస్ పుడ్స్ ఎండిగా బదిలిపై వెళ్తున కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ,బదిలీ అవుతున్న అదనపు కలెక్టర్ లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌లకు బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ

మిగతా 2లో..



## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

### కలెక్టర్ యాస్మీన్ బాషా

8లో

### భారీ వర్షాల దృష్ట్యా అధికారులు,

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, జులై 19 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టర్ భారీ వర్షాలపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో మూడు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినందున అధికారులంతా అప్రమత్తతో,



అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మున్సిపల్, పంచాయితి రాజ్ అధికారులు గ్రామ పరిధిలో పురాతన, శిథిల భవనాలు, గోడలు కూలే పరిస్థితులు ఉన్నట్లైతే, వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత

మిగతా 2లో..

## జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా

# అత్యుత్తమ సేవలను అందించారు

మొదటి పేజీ తరువాయి..

వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి పాల్గొన్నారు. రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా ఎస్.సంగీత సత్యనారాయణ గత రెండున్నర సంవత్సరాలుగా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసారని,రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు,పకడ్బందీగా ఆర్ అండ్ ఆర్ సమస్యలు పరిష్కారంలో కలెక్టర్ కృషి,నాయకత్వం ఉన్నాయని మంత్రి ప్రశంసించారు. ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందే విధంగా ప్రజాప్రతినిధులు ,అధికారుల సమన్వయంతో సాధించి కలెక్టర్ కృషి చేసారని అన్నారు. ప్రజలలో సైతం మంచి పేరు సాధించుకోవడంలో కలెక్టర్ సఫలీకృతులయ్యారని, పెద్దపల్లి జిల్లాను అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దడంలో విశిష్ట కృషి చేసారని మంత్రి అన్నారు. పెద్దపల్లి జిల్లాలో జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్లు స్నేహపూర్వక వాతావరణంలో మంచి బృందంగా ఏర్పడి ప్రజల సమస్యలు పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేశారని,ఒకేసారి కలెక్టర్,అదనపు కలెక్టర్లు బదిలీ కావడం జిల్లాకు లోటు ఏర్పడుతుందని, జిల్లా ప్రజలలో మంచి ముద్ర వేసే విధంగా విశేష కృషి చేశారని మంత్రి తెలిపారు. ప్రజలకు సేవ చేసే అవకాశం ప్రభుత్వం మనకు కల్పించిందని,జిల్లాలో ఏర్పడే ప్రతి సమస్యకు మొదటిగా కలెక్టర్ కు సీఎం వద్ద నుంచి ఫోన్ కాల్ వస్తాయని, జిల్లాకు తల్లిదండ్రిగా ఉండాల్సిన బాధ్యత కలెక్టర్‌కు ఉంటుందని,ఆ ఉన్నత స్థాయిలో ఉన్న అధికారులు ప్రజలకు సేవా దృక్పథంతో పనిచేయాలని మంత్రి తెలిపారు. జిల్లాలో పనిచేసే అధికారులు ప్రభుత్వ సిబ్బంది సైతం ప్రజలకు మేలు చేసే దిశగా అందుబాటులో ఉన చట్టాలను వినియోగించాలని మంత్రి పేర్కొన్నారు. టిఎస్ ఫూడ్స్ ఎండిగా సైతం కలెక్టర్ సత్యనారాయణ తన ప్రతిభను చూపించి అక్కడి సవాళ్లను అధిగమిస్తు మంచి పాలన అందించాలని,ఎస్.సంగీత సత్యనారాయణ ప్రారంభించిన మంచి కార్యక్రమాలు కొనసాగిస్తూ,అవసరమైన మేరకు నూతన కార్యక్రమాలను సైతం ప్రారంభిస్తూ పెద్దపల్లిని మరింత అభివృద్ధి చేసే బాధ్యతను నూతన జిల్లా కలెక్టర్ సమర్థవంతంగా నిర్వహించాలని ఆశిస్తున్నానని,జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ప్రభుత్వ నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తూ పకడ్బం దీగా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేసారని అన్నారు.జిల్లా కలెక్టర్ చేసిన కృషి ఫలితంగా చాలా రంగాలలో పెద్దపల్లి మంచి ఫలితాలు సాధించిందని, భవిష్యత్తులో సైతం వారు ప్రజలకు మరింత సేవ చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. మంథని సింగరేణి ప్రభావిత గ్రామాలలో గత 15 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ చాకచక్యంగా,ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ మార్గదర్శకాలను వినియోగించి సమస్యలు పరిష్కరించారని,దానికి మంథని ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసమస్యలు పరిష్కారానికి కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరిని ఓపికతో కలుస్తూ చిరునవ్వుతో అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ సమస్యలు తెలుసుకొని వారికి భరోసా కల్పించారని తెలిపారు. అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి జిల్లాలో అద్భుత ప్రగతి



సాధించారని,గ్రామీణ అభివృద్ధిలో స్థానిక సంస్థల అభివృద్ధిలో,పట్టణాలలో కల్పిస్తున్న మౌళిక సదుపాయాలలో స్థానిక సంస్థలు కలెక్టర్ కుమార్ దీపక్ తన మార్క్ చూపించారని అన్నారు. సర్పంచ్‌లు,ప్రభుత్వ అధికారులు సమన్వయం చేస్తూ నూతన గ్రామపంచాయతీ చట్టం కట్టుదిట్టంగా అమలు చేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. పెద్దపల్లి జిల్లా నూతన కలెక్టర్‌గా ముజమమ్మిల్ ఖాన్ సిద్దిపేటలో పనిచేసి వచ్చారని,ఆయన తండ్రి ఏకే ఖాన్ హైదరబాద్‌లో పోలీస్ అధికారిగా ఉన్నత సేవలు అందించారని,వారి సారథ్యంలో పెద్దపల్లి జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా గత రెండున్నర సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్లు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రతి అర్హుడుకు అందే విధంగా అద్భుతంగా కృషి చేశారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పేదలకు ఇంటి స్థలాల పంపిణీ కోసం జిల్లా కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ,అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని అర్హులైన పేదలకు పట్టాలను పంపిణీ చేశారని అన్నారు. ధ రణి భూ సమస్యల పరిష్కారానికి అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ చిత్తశుద్ధితో కృషి చేశారని,జిల్లాలో వేల సంఖ్యలో ధరణి సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి కార్యక్రమాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ పకడ్బందీగా నిర్వహించారని,ప్రభుత్వ విధానంలో భాగంగా జిల్లాలోని వ్యవసాయ క్లస్టర్లలో రైతువేదికల నిర్మాణ పనులు,ప్రతి గ్రామంలో స్మశాన వాటిక డంపింగ్ యార్డ్,పల్లెప్రకృతి వనం వంటి అభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా పూర్తిచేశారని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నూతన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో రెండున్నర సంవత్సరాలుగా ఎస్.సంగీత సత్యనారాయణ విశేషమైన సేవలు అందించారని అన్నారు. భవిష్యత్తులో అధికారులు స్థానిక సంవత్సరాలుగా ఎస్.సంగీత సత్యనారాయణ విశేషమైన సేవలు అందించారని అన్నారు.

భవిష్యత్తులో అధికారుల స్థానిక ప్రజాప్రతినిధులు సహకారంతో పెద్దపల్లి పెద్దపల్లి జిల్లా మరింత అభివృద్ధి సాధించే దిశగా తాను కృషి చేస్తానని కలెక్టర్ అన్నారు. అందరి సహకారంతో జిల్లా అభివృదిధ : ప్రభుత్వ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ పెద్దపల్లి జిల్లా మంచి పేరు సాధించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కృషి ఎంతగానో ఉందని కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో విధులు నిర్వహించడం తనకు చాలా సంతృప్తిని అందించిందని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో అధికారులు చాలా కృషి చేసారని అన్నారు. పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి,వ్యవసాయశాఖలో ఆయిల్ ఫామ్ సాగు,రైతు బంధు,రైతు బీమా అమలు,రైతు వేదికల నిర్మాణం, వరదలసమయంలో లోతట్టు ప్రాంతాల వారిని తరలింపు వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం జరిగిందని,పెద్దపల్లి జిల్లాలో అద్భుతమైన అధికార బృందం ఉందని అన్నారు. పెద్దపల్లి జిల్లా తనకు ఎప్పుడు ప్రత్యేకంగా నిలుస్తుందని,రెండున్నరేళ్ల సమయంలో తనకు పూర్తి స్థాయిలో సహకరించిన గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు గల అధికారులు,ప్రభుత్వ సిబ్బంది సహకారం అందించారని,మంత్రి దగ్గరి నుంచి సర్పంచ్,వార్డు మెంబర్లు వరకు సహకారం అందించారని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగంలో వచ్చే చిన్న చిన్న పొరపాట్లు,లోటుపాట్లను చూపిస్తూ సరిదిద్దుకునేందుకు సహకరించిన పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పనిచేసిన అధికారులకు,ధరణి సాంకేతిక సిబ్బంది బాగా పనిచేశారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో పెద్దమనస్సు కల్గిన ప్రజలు లభించాలని అన్నారరు. వేతనంతో ప్రజలకు సేవచేసే అవకాశం ప్రభుత్వ ఉద్యోగులకు లభించిందని,దానిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని,మన దరఖాస్తు ఎలా పరిష్కారం కావాలని కోరుకుంటామో,ఆ దృక్పథంతో మనకు వచ్చే దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం మన వద్దలేని పక్షంలో ఎక్కడ పరిష్కారం లభిస్తుందో సలహా ఇవ్వాలని,సమాజంలో ప్రభావతం చూపని వ్యక్తులకు సహాయం చేస్తే పేద ప్రజలు మనల్ని గుండెలో పెట్టుకుంటారని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నూతనంగా పంచాయతీ రాజ్ చట్టం,మున్సిపల్ చట్టం ప్రవేశ పెట్టిందని అన్నారు. గ్రామీణాభివృద్ధిలో కార్యక్రమాలను పూర్తి చేయడంలో అధికారులు,ప్రజాప్రతినిధులు కృషి చేశారని అన్నారు. జిల్లాలో పల్లెప్రగతి చేపట్టిన ప్రతి కార్యక్రమాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అనేక అవార్డులు మన జిల్లాకు వచ్చాయని,దీనికోసం సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మీనారాయణ,కుమార్ దీపక్‌లకు జడ్పీ చైర్మన్,ఎమ్మెల్యే,ప్రజాప్రతినిధులు,వివిధ సంఘాల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

ప్రాంతాలకు తరలించాలన్నారు. జిల్లాలోని మానేరు, మూల వాగు, నక్క వాగు, ఇతర వాగుల్లోనీ ప్రజలు వెళ్లకుండా అధికారులు అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న చెరువులు, వివిధ ప్రాజెక్టుల కాల్వలు, నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెరువులు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు వంకల వద్ద మత్తడి పొంగిపొర్లే ప్రాంతాలను గుర్తించి ఎప్పటికప్పుడు 24 గంటలు పర్యవేక్షణ చేయాలనీ ఆదేశిచారు. జిల్లా అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపిఒ భారీ వర్షాల నేపథ్యంలో హెడ్ క్వార్టర్ లో ఉండి సమన్వయంతో పనులు చేయాలని అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ చేసేందుకు ప్రతి గ్రామ పరిధిలో వాట్సాప్ గ్రూపుల్లో తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ ఫోన్ నెంబర్లను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. అత్యవసర సహాయం కోరుతూ వచ్చే ఫోన్ కాల్ లకు తక్షణ మే స్పందించాలన్నారు. గ్రామాల్లోని లోతట్టు వంతెనల వద్ద నీటి ప్రవాహం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నీటి ప్రవాహం అధికమైనట్లయితే దారులను మూసివేసి బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ పునరుద్ధరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలని, విద్యుత్ వైర్లు తెగి పడిపోయినట్లయితే వెంటనే మరమత్తులు చేయాలని ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి, జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

పరిస్థితి మెరుగు పడేవరకు చెరువుల, వాగుల వద్ద చేపలు పట్టడానికి, స్నానాలకు అనుమతించవద్దని కలెక్టర్ ఆదేశించారు.ప్రజలు ఆపద సమయంలో సహాయక చర్యల నిమిత్తం సంబంధిత ప్రాంత తహసిల్దార్, ఎంపిడివో, ఎంపీఓలకు ఫోన్ చేయాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా అన్ని గ్రామాలు, పట్టణాలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలన్నారు. కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ లు బి.సత్య ప్రసాద్, ఎన్.ఖీమ్యా నాయక్, ఆర్డీఓలు టి.శ్రీనివాస్ రావు, పవన్ కుమార్, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు, జిల్లా పంచాయతీ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలు చేతబడి బూటకం-
# సైన్స్‌తోనే సమాజ అభివృద్ధి

### భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్

చిగురుమామిడి, జులై19( మనం న్యూస్): మంత్రాలు చేతబడి బూటకమని సైన్స్ తోనే సమాజ అభివృద్ధి సాధ్యమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ అన్నారు. చిగురుమామిడి మండల పరిధిలోని బొమ్మనపల్లి ప్రభుత్వ హైస్కూల్ లో హెచ్ఎం రాజమౌళి అధ్యక్షతన,వ్యక్తిత్వ వికాసం-మూఢనమ్మకాలు నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మడం దురదృష్టకరమని. విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడుతూ






సమాజాభివృద్ధికి కృషి చేయాలని,దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా దోపిడీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దయ్యాలు భూతాలు మంత్రాలు బూటకమని. సైన్స్ ను సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలని, విద్యార్థి దశలోని సేవ దృక్పథకం పెంపొందించుకొని ఉన్నత చదువులతో తల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతి పై కిరోసిన్ తో కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విభూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచిని మాయం చేసి రింగు తీసి ఇవ్వడం, లాంటి అనేక ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బాలవికాస జమ్మికుంట ప్రధాన కోఆర్డినేటర్ సులోచన




జమ్మికుంట, జులై 19 (మనం న్యూస్): వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని జమ్మికుంట బాలవికాస ప్రధాన కోఆర్డినేటర్ సులోచన ప్రజలకు సూచించారు .జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్త వ్యవసాయ మార్కెట్ ఆవరణలో స్థానిక ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారితో కలిసి బాలవికాస ఆధ్వర్యంలోబుధవారం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులోప్రజలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు .ఆదిత్య హాస్పిటల్ డాక్టర్లు ఆకుల శ్రీనివాస్ ,కార్తీక్ రెడ్డి ,చెరుకు ఆమని రెడ్డి లు మాట్లాడుతూ వాన కాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,వానాకాలంలో డెంగ్యూ మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో నీటి విలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు .ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తు ఏమైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని వారు సూచించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఆకుల శ్రీనివాస్ కార్తీక్ రెడ్డి చెరకు ఆమని రెడ్డి. బాలవికాస జమ్మికుంట ప్రధాన కోఆర్డినేటర్ సులోచన కోఆర్డినేటర్లు సరోజన సుమలత ఎలుక దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహన డ్రైవర్లకు అవగాహన

చిగురుమామిడి, జులై19 (మనం న్యూస్ ): మండలంలోని ఇందుర్తి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వాహన డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని సబ్ ఇన్స్పెక్టర్ సామల రాజేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు సేఫ్టీ రూల్స్ పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి గా కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అన్నారు. మైనార్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులో నమోదు చేస్తామని అన్నారు.మద్యం త్రాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే శిక్ష తప్పదని, త్రిబుల్ రైడ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేయరాదన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. మరియు వాట్సాప్ గ్రూపులో ఇతరులను కించపరిచే విధంగా, అవమానపరిచే విధంగా పోస్టులు చేస్తే వారిపై మరియు గ్రూప్ అడ్మిన్ పై కేసులో నమోదు చేస్తామని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను, నిర్వహణ భాద్యత గురించి వివరించారు. శాంతి భద్రతల భాద్యత అందరిది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట సతీష్, మాజీ జెడ్పీటీసీ అందే స్వామి వార్డు సభ్యులు, చేల్పూరి విష్ణమాచారి, ఎస్ కే సిరాజ్, సుదగొని శ్రీనివాస్, ట్రాక్టర్ డ్రైవర్ల, ట్రాక్టర్ యజమానులు, అధ్యక్షులు,గ్రామ యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నూతన కమిటీ నియామకం



కోరుట్ల జులై 19 (మనం న్యూస్): బిజెపి యువ మోర్చా కోరుట్ల పట్టణ నూతన కమిటీని బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్ నియమించారు. ఈ సందర్భంగా సాయి చందు మాట్లాడుతూ భాజపా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ నిర్ణయించిన క్రమశిక్షణ ప్రకారమే నడుచుకోవాలని సూచించారు.ప్రధాన కార్యదర్శులుగా గొనెల రాజశేఖర్, మర్రిపెల్లి నవీన్, గుండేటి సాయి, ఉపాధ్యక్షులుగా కముటం శ్రీనివాస్, దమ్మ సంతోష్ రెడ్డి, కాసుల వంశీ, రాగం శెట్టి సాయికృష్ణ, ఎడమనపెల్లి సాయి, తైదాల ప్రశాంత్, కార్యదర్శులుగా బెక్కం ప్రశాంత్, మిటపెల్లి వెంకట సాయి, తిప్పిరి వంశీ, ఆరేల్ల వెంకట్ మద్దుల హరీష్ ,కార్యవర్గ సభ్యులుగా దేశవేని రవి, పంబల్ల అజయ్, ఆకుల ఆనంద్, గుగులోత్ శ్రీకాంత్, లోకిని దిలీప్, సుతారి కిషోర్, శనిగరపు రాకేష్ అన్నది ప్రశాంత్, తోట నరేష్ ఐటీ సెల్ ఇంఛార్జి బండి రంజిత్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్, బిజేపీ పట్టణ అధ్యక్షులు దాసరి శేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు పోతుగంటి శ్రీనివాస్,మోలుమూరి రాజ మురళి జిల్లా నాయకులు సుధవేని మహేష్ బిజెపి, బీజేవైఎం కార్యవర్గం పాల్గొన్నారు.

# ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన టిఎన్జివో నాయకులు



కరీంనగర్, జులై19 (మనం న్యూస్): కరీంనగర్ ఆర్డీవోగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కే.మహేశ్వర్‌ని బుధవారం టీఎన్జివోజిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు జిల్లాకార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు , జగిత్యాల జిల్లా అధ్యక్షులు శశిధర్ ,కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్, సహాధ్యక్షులు రాగి శ్రీనివాస్, ఇరుమల్ల శారదా, మల్కా రాజేశ్వర్ రావు ,మన్మీత్ సింగ్, బల్బీర్ సింగ్ హర్మీందర్ సింగ్ ,రాజేష్, భరద్వాజ్ ,నేరెళ్ల కిషన్, పోలు కిషన్, కోట రామస్వామి ,రాకేష్ ,సకేతా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

# ఎల్ఎం కొప్పుల ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణి



వెల్గటూర్, జూలై 19(మనం న్యూస్): దూర భారం తో బాల బాలికలు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ఎల్ ఎం కొప్పుల ట్రస్ట్ ఆద్వర్యంలో ఎల్ ఎం కొప్పుల ట్రస్ట్ చైర్మన్ మంత్రి సతీమణి కొప్పుల స్నేహ లత అధ్వర్యంలో బుధవారం మండలంలోని జగదేవ్ పేట గ్రామంలో ఆదర్శ పాఠశాల, ఎండ పల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకి 20 మందికి సైకిళ్ల ను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఛైర్మెన్ స్నేహ లత మాట్లాడుతూ ఉన్నత విద్య కు విద్యార్థినిలు దూరం కాకూడదని పురుషుల తో సమానంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఏ ఎం సి చైర్మన్ పత్తిపాక వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎల్ ఎం కొప్పుల ట్రస్ట్ ఆద్వర్యంలో ఇప్పటికే ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు, విద్యార్థులకి మోటి వేషనల్ తరగతులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తి పాక వెంకటేష్, సర్పంచ్ గాగిరెడ్డి లింగమ్మ,పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, జులై 19 (మనం న్యూస్): గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ దొడ్డ మమత అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో మహిళా సంఘ భవనాలకు కేటాయించిన స్థలాలలో మహిళా సంఘం భవనాలను త్వరితగతిన పూర్తి చేయడంలో ప్రత్యేక చొరవ చూపాలని స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు. రైతాంగానికి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న మురుగు కాలువల రహదారుల నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు ఆర్ అండ్ బి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతాంగ సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించి సాగునీరుకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కెనాల్ ద్వారా కాళేశ్వరం నీరును అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గం పరిధిలోని ఒక లక్ష 15 వేల ఎకరాలకు సాగును అందించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ సదరు సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సర్వసభ్య సమావేశంలో మండలంలోని అంకుసాపూర్ శంభునిపల్లి గ్రామాలలో ఇటీవల నూతన రహదారులు నిర్మించిన సమయంలో విద్యుత్ స్తంభాలు రహదారి మధ్యలో ఉన్నాయని వాటిని తరలించేందుకు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ సర్పంచులు సమావేశం దృష్టికి తీసుకురాగా ఆర్ అండ్ బి విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి సదర సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉందని జెడ్పిటిసి సభ్యుడు శ్రీరామ్ శ్యామ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు తాసిల్దార్ బండి రాజేశ్వరి ఎంపీడీవో కల్పన సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పలు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతను విస్మరించిన బిఆర్ఎస్

### డాక్టర్ రాజా రమేష్

### కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



మందమర్రి జులై 19( మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రాణ త్యాగాలు చేసిన యువతకు కెసిఆర్ ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందని చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాజా రమేష్ ఆధ్వర్యంలో హైదరాబాదులో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో చెన్నూర్ నియోజకవర్గం నుండి సుమారు 100 మంది యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న యువతకు రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ నాయకులు రాజా రమేష్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో యువతకు భవిష్యత్తు లేదని ఎంతోమంది విద్యార్థులు తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి తెలంగాణ సాధించుకున్నారని విద్యార్థుల త్యాగాల పునాదుల పైన కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో యువతకు ఉపాధి కరువైందని ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని నవ యువకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఆయన తెలిపారు. రాబోవు రోజుల్లో కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం పట్టం కట్టాలని ఆయన కోరారు. చెన్నూర్ నియోజకవర్గంలో నియంత పాలన సాగుతుందని రాష్ట్రంలో దొరల పాలన పోయి దళితుల పాలన రావాలని ఆయనఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గోపతి రాజయ్య, మందమర్రి మండల అధ్యక్షులు కడారి జీవన్, జైపూర్ మండల్ యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ ఉప్పలపు సురేష్, మహేష్, కిరణ్, వంశీ, నరేష్, పాల్గొన్నారు.



### శ్రీశక్తి ఇండస్ట్రీస్‌లో

# అగ్ని ప్రమాదం

జమ్మికుంట, జులై 19( మనం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డులో గల శ్రీశక్తి ఇండస్ట్రీస్ లో బుధవారం ప్రమాదవశాత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్ జరిగి రూ.10లక్షల హార్దిక నష్టం వాటిల్లింది. ప్రమాద సమయంలో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా, సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అర్పారు. సుమారు ఒక వెయ్యి 40కిలోల ధాన్యం బ్యాగుల దగ్ధం అయ్యాయని భాదితుడు మహేష్ తెలిపాడు. గన్ని సంచులు, ధాన్యం రెండు కలిసి రూ.10లక్షల మేరా ఆస్తి నష్టం వాటిల్లినట్లు మిల్లు యాజమాని తెలిపారు.

## జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి

### మంత్రి కేటీఆర్ అభినందనలు



రాజన్న సిరిసిల్ల, జులై 19, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలో అనేక రకాల సామాజిక కార్యక్రమాలు చేసి సామాజిక కార్యకర్త అనే పదానికి నిర్వచనం చెప్పిన ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నేవూరి వెంకటరెడ్డి జాతీయ స్థాయిలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెక్టార్, జనపథ్ న్యూ ఢిల్లీ వారి ఉత్తమ సామాజిక సేవ కార్యకర్త అవార్డ్ కు ఎంపికయ్యారు. ఇట్టి అవార్డును ఈ నెల 31 న ఢిల్లీలో ఆయన అందుకోనున్నారు. అవార్డు అందుకోనున్న సర్పంచ్ వెంకట్ రెడ్డి మంత్రి కెటిఆర్ ను ప్రగతి భవన్ లో కలవగా, మంత్రి కెటిఆర్ ఆయనను అభినందించారు. 'భారత్ కే అన్ మొల్' అనే జాతీయ స్థాయి ఉత్తమ అవార్డును సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి అందుకోవడం పట్ల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపిపి పిల్లి రేణుక కిషన్ యాదవ్ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్ రావు, వైస్ ఎంపిపి కదిరే భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ ఒగ్గు రజిత యాదవ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ హైమద్, బొప్పపుర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, సర్పంచ్ ల పోరం మండల అధ్యక్షుడు కొండాపురం బాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మామిండ్ల తిరుపతి, ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్, మిత్రులు ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, మండల రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు గన్న మల్లారెడ్డి, ఆర్ఎంపి వైద్యులు ఏర్రోజు దేవేందర్ తో పాటు ఎల్లారెడ్డిపేట గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లు బాధితులకు అప్పగించిన ఎస్ఐ అశోక్




రామకృష్ణాపూర్, జూలై 19 (మనం న్యూస్): మందమర్రి పట్టణానికి చెందినగోమాషా జయంత్ కుమార్,రామకృష్ణాపూర్ పట్టణ నాగార్జున కాలనీ కి చెందిన పెరుగు రాజశేఖర్ లు గత నెల తమ సెల్ ఫోన్లు పోయినవని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా రామకృష్ణాపూర్ ఎస్ ఐ అశోక్ సిఈఐఅర్ పోర్టల్ ద్వారా బాధితులు పోగొట్టుకున్న రెండు సెల్ ఫోన్లను గుర్తించి వారికి మంగళవారం అప్పగించారు.ఈ కార్యక్రమంలో యస్.ఐ.అశోక్,సిఈఐఅర్ పోర్టల్ ఆపరేటర్ కానిస్టేబుల్ ఓంకార్ పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా అన్నదానం



జమ్మికుంట,జులై19( మనం న్యూస్): జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ బి జె పి నాయకులు శీలం శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా స్థానిక జమ్మికుంట శివాలయంలో పేద ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్ తో పాటు ఆకుల రాజేందర్. పల్లపు రవి. పల్లపు పృథ్వీరాజ్. బోడికల విజేయ్ అన్నపూర్ణ సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, అంకితభావంతోనే

# విద్యార్థులకు విజయాలు

### అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

### ఘనంగా ఎన్‌సిసి సర్టిఫికెట్ల ప్రధానత్సోవం




కొత్తపల్లి, జులై 19 (మనం న్యూస్): విద్యార్థులకు క్రమశిక్షణ , అంకితభావం చాలా కీలకమైనవని అవి కలిగిన వారు వివిధ రంగాల్లో విజయాలను సునాయసంగా నమోదు చేయడమే కాకుండా అగ్రగామిగా ఉండవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఎన్‌సిసి క్యాడెట్లకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్నల్ డానియల్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కెప్టెన్ బి.మధుసుదన్‌రెడ్డి లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు వారు భారతదేశ చిత్రపటాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రారంభంనుండే పలు సందేశాత్మక విషయాలను, దేశ ప్రతిష్ఠను పెంపొందించే విషయాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలిపారు. నేటి ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. దేశ ఔన్నత్యం చాలా విశిష్ఠమైందని, విభిన్న కులాలు, మతాలు, వ్యక్తులు ఉన్నప్పటికి భారతదేశం చాలా ఐక్యతతో ముందుకు సాగుతోందన్నారు. ఎన్‌సిసి అధికారుల ప్రేరణతో, మద్దతుతో పాఠశాలలో ఎన్‌సిసి కార్యకలాపాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయని నరేందర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు పలు శిబిరాలకు పోటీలకు సైతం వెళ్లి, విజయాలనే సాధించడమే కాకుండా ప్రత్యేక కీర్తిని కైవసం చేసుకున్నారని చెప్పారు. ఎన్‌సిసి బెటాలియన్ దళపతి కల్నల్ డానియల్ మాట్లాడుతూ చాలా మంది విద్యార్థులు ఎ గ్రేడ్‌లో ఉత్తీర్ణులవడం హర్షించదగ్గ విషయమన్నారు. పట్టుదలతో క్రమశిక్షణతో సునాయసంగా విజయాలు సాధిస్తున్నామని చెప్పారు. కెప్టెన్ బి.మధుసుదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక అవగాహన ఎంతోఅవసరమని, ప్రతి ఒక్కరూ దేశ రక్షణ కోసం శ్రమించి అత్యుత్తంగా ఉండాలని చెప్పారు. గత మే నెల 23న ఎన్‌సిసి అధికారుల సమక్షంలో విద్యార్థులకు నిర్వహించిన రాత పరీక్షలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన వారికి సర్టిఫికెట్లు అందిస్తోన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యార్థులు వి. శ్రేయాన్ రెడ్డి, ఫర్హాన్ సాధిక్ సయ్యద్, పి.హెచ్.సామ్ రోహిత్ కుమార్, వీరజ్ రెడ్డి, ఎ.మణికంఠ సాయి, సి.హెచ్. వర్షిత్ రెడ్డి, ఆర్. కౌశిల్ బాబు, కె. శివ ప్రణవ్, టి. రిషీంద్ర, ఎ.సాయి నిఖిత రెడ్డి, పి.తన్విశ్రీ, సి.హెచ్ లాలిత్య తదితరులు సర్టిఫికెట్లు పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## హీలి డిజిటల్ ఫ్రీక్వెన్సీ థెరపీతో సుఖ జీవనం

### డాక్టర్ రవి నారాయణ




కోరుట్ల, జులై 18 (మనం న్యూస్): హీలి ఫ్రీక్వెన్సీ థెరపీ ఎక్కడ ఉంటుందో ఆ కుటుంబాలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవిస్తారని డాక్టర్ రవి నారాయణ స్పష్టం చేశారు. నేటి ఆధునిక ప్రపంచంలో మనం తినే ఆహార పదార్థాల ద్వారా శరీరంలో అనేక రకాలైన రుగ్మతలు, సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. బుధవారం పట్టణంలోని సిఎంఎస్ గార్డెన్‌లో హీలి ఫ్రీక్వెన్సీ థెరపీ పరిచయ కార్యక్రమం ఉరుమడ్ల శ్రీనివాస్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రవినారాయణ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించేవారు చాలా తక్కువ అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యం కోసం కాకుండా మిగతా అన్ని విషయాలను పట్టించుకుంటున్నారని ఏదైనా అత్యవసరంగా శరీరం సహకరిస్తా లేదని తెలిసే వరకు కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. మానవ శరీరం లోని ఏ అవయవం పని చేయకపోతే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయని విషయాల గురించి డాక్టర్ రవి నారాయణ క్లుప్తంగా వివరించారు. శరీరంలోని అనేక రకాల సమస్యలకు జర్మనీ టెక్నాలజీ తో ఏర్పాటుచేసిన హీలి ఫ్రీక్వెన్సీ థెరపీ ద్వారా పూర్తి నయం చేయబడుతుందని స్పష్టం చేశారు. ఇట్టి ఫ్రీక్వెన్సీ థెరపీ ద్వారా 236 రోగాలు నయమవుతాయని 62 దేశాలలో అనేక సంవత్సరాల నుండి ఎంతోమంది వాడి ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని మన భారతదేశంలో ఆరు సంవత్సరాల నుండి కొన్ని లక్షల మంది ఈ ఫ్రీక్వెన్సీ ద్వారా అనేక సమస్యలను పరిష్కరించుకుంటున్నారని స్పష్టం చేశారు. సంపూర్ణ ఆరోగ్యం కోరుకునేవారు ఇలాంటి పరిచయ కార్యక్రమాలు, జూమ్ మీటింగ్ ల ద్వారా పూర్తి విషయం తెలుసుకొని ఈ ఫ్రీక్వెన్సీ థెరపీ వాడుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల హీలి ఫ్రీక్వెన్సీ థెరపీ సీనియర్ టీం లీడర్ మేనేని రవీందర్ రావు, కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.




## వరప్రసాద్ హంతకులను కఠినంగా శిక్షించాలి

### ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షులు శివరాజ్

కరీంనగర్ కలెక్టరేట్, జులై 19 (మనం న్యూస్): బాలాపూర్ మండలానికి చెందిన వరప్రసాద్‌పై కత్తులతో దాడి చేసి హత్య చేసిన అగ్రవర్ణాలకు చెందిన హంతకులను వెంటనే అరెస్టు చేసి పిడి యాక్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం యువకుని హత్యకు నిరసనగా నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్పీఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ హత్యకు గురైన ఎరుకల కులానికి చెందిన మానుపాటి సాయి వరప్రసాద్ కుటుంబాన్ని అందుకోవాలని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడంతో పాటు 50 లక్షల రూపాయల పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఉండాడి సంతోష్ కుమార్, పిడిఎస్‌యు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమారస్వామి, అలిండియా గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు కె.తిరుపతి, లోకిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ ప్రియాంక



పెద్దపల్లి,జూలై 19 (మనం ప్రతినిధి) : పెద్దపల్లి జిల్లా నూతన స్థానిక స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా సిహెచ్ ప్రియాంక బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా కరీంనగర్ జిల్లా జడ్పీ సీఈఓగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ ప్రియాంక పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించే ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సిహెచ్ ప్రియాంక రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## బైకుల దొంగ అరెస్ట్

### రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం



పెద్దపల్లి, జూలై 19(మనం ప్రతినిధి) : ద్విచక్ర వాహనాలు దొంగలిస్తున్న నిందితుడిని పెద్దపల్లి పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. బుధవారం అనుమానాస్పందంగా సంచరిస్తున్న పెద్దపల్లి మండలం రాఘవపూర్ కు చెందిన మహంకాళి దిలీప్‌ను అదుపులోకి తీసుకొని విచారించి రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పెద్దపల్లి సిఐ అనిల్ తెలియజేశారు. కరీం నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషనఖ్ పరిధిలో ఒక ద్విచక్ర వాహనా న్ని, చందపల్లిలో ఒక ద్విచక్ర వాహనాన్ని నిందితుడు అపహరించుకొని వెళ్లాడన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఎస్ఐ మహేందర్, మల్లేష్ ఎఎస్ఐ రామస్వామి,కానిస్టేబుల్ దుబాస్ రమేష్ అన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



రామగిరి,జూలై 19 మనం న్యూస్ : ఆదివారంపేట గ్రామంలోని ఐనాల కనుకయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారి నివాసానికి వెళ్లి,వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని,అదే గ్రామానికి చెందిన రెహానా బేగం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి,వారి ఇరువురికి వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, వార్డ్ సభ్యులు రేగళ్ల మధు,బొంకూరి పోశం,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## తహసీల్దార్ సురేఖ



ఇల్లందకుంట, జులై 19 (మనం న్యూస్ ): రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ సురేఖ సూచించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పూరి గుడిసెల్లో నివసిస్తున్న ప్రజలను సర్పంచులు అప్రమత్తం చేయాలని, వారిని సురక్షిత ప్రాంతాలకు పంపించే ఏర్పాటు చేయాలని తెలిపారు. పురాతన ఇండ్ల లో ఉంటు న్న వారు గోడలు కూలే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా మెలగాలని ఆమె సూచించారు. మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న కారణంగా తడి చేతులతో విద్యుత్ పరికరాలను తీగలను ముట్టుకోవద్దని ముఖ్యంగా బట్టలు ఆరేసే సమయంలో విద్యుత్ వైర్లు తాకకుండా చూసుకోవాలని సురేఖ తెలిపారు. అత్యవసర సమయంలో గ్రామంలోని రెవెన్యూ అసిస్టెంట్ ను సమాచారం అందించాలని, తక్షణమ తాము స్పందించి సహాయా న్ని అందిస్తామని పేర్కొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ఈటల రాజేందర్ అండ

### - ఉచిత వైద్యం కోసం

### 40 మంది గ్రామస్తుల తరలింపు



జమ్మికుంట, జులై 19 (మనం న్యూస్): అనారోగ్యానికి గురైన జమ్మికుంట మండలం వేంకటేశ్వర్లపల్లె గ్రామానికి చెందిన నిరుపేదల చికిత్సనందించేందుకు స్థానిక ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హైదరాబాద్ సమీపంలోని వొంటిమామిడి ఆర్‌విఎం ఆస్పత్రికి తర లించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్య సమస్య లను పరిష్కరించే దిశగా ఈటల ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి ఆస్పత్రికి తరలిస్తోన్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో వేంకటేశ్వర్లపల్లెకు చెందిన 40 మంది గ్రామస్థులు వివిధ సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఈటల, బుధవారం వారి కోసం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసి చికిత్స కోసం వొంటిమామి డిలోని ఆర్‌విఎం ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచడమే కాకుండా ఉచితంగా వైద్యం చేయిస్తోన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొగ్గల భాస్కర్, పుల్లూరి ఈశ్వర్, మచ్చ శ్రీనివాస్, పుల్లూరి సంపత్, సుంకిషాల తిరుపతి, మహేందర్, కుమార్, కొమురయ్య, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పగించాలి

### కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మారుతి బాపూజీ

మెట్ పల్లి, జులై 19 (మనం న్యూస్): అర్హులైన జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతి బాపూజీ డిమాండ్ చేశారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలంలోనూ కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూంలు ఇస్తున్నట్లు ప్రకటించి, పలువురు జర్నలిస్టుల వద్ద రెండు లక్షల యాభై వేల రూపాయలు వసూలు చేయడం దారుణమన్నారు. దాదాపు ముప్పై ఏళ్లుగా జర్నలిస్టులుగా పనిచేస్తూ నిరుపేద జీవితం గడుపుతున్న వారు డబ్బులు చెల్లించలేని పరిస్థితిలో ఉండగా, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉచితంగా డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటన కేవలం కాగితాలకే పరిమితమైందన్నారు. చాలీచాలని వేత నాలతో కొందరు, అసలే వేతనాలు లేకుండా మరికొందరు జర్నలిస్టులు పనిచేస్తున్నారని, పలువురికి కుటుంబ పోషణే భారంగా మారిందని, అలాంటి వారి వద్ద నుంచి ప్రభుత్వం లక్షల రూపాయలు వసూలు చేయడం ఎంత వరకు సమంజసమని మారుతి ప్రశ్నించారు. తక్షణమే అర్హులైన సీనియర్



జర్నలిస్టులకు వెంటనే ఉచితంగా డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని, జువ్వాడి నర్సింగరావు నాయకత్వంలో జర్నలిస్టులందరికీ ఉచితంగా డబుల్ బెడ్ రూంలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి మండల ఉపాధ్యక్షులు ఇల్లేందుల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి కంబ సురేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు దాసరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో సుందరీకరణ పనులు చేపట్టాలి

### అదనపు కలెక్టర్ దివాకర

జగిత్యాల, జులై 19 (మనం న్యూస్): గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, సుందరీకరణ, మొక్కల పెంపకం వంటి కార్యక్ర మాలు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర అన్నారు. బుధవారం కొడిమ్యాల మండలం హిమ్మత్ రావు పేట, కోరుట్ల మండలం సంగెం, మల్లాపూర్ మండలం న్యూ దాంరాజ్ పల్లి, వాల్గొండ తండా గ్రామ పంచాయతీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల లోని పల్లె ప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్, వైకుంఠధామా లు, సెగ్రిగేషన్ షెడ్లు, నర్సరీలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనాలలో పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు లేని ప్రాంతాల్లో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. వైకుంఠ ధామాలలో విద్యుత్, మరుగుదోడ్లు, నీటి సౌకర్యం కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని , పూల మొక్కలు నాటాలని, బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతీ గ్రామంలో మురికి కాలువలు, రోడ్లను ఎప్పటి కప్పుడు పరిశుభ్ర పనులు చేపట్టాలని అన్నారు. ఇంటింటి తడి-పొడి చెత్త సేకరణ ట్రాక్టర్ ద్వారా సేకరించాలని, సేకరించిన చెత్తను సెగ్రిగేషన్ శేడ్లకు తరలించి వర్మి కంపోస్ట్ తయారు చేయాలని ఆయన ఆదేశించారు. జూనియర్ పంచయటి కార్యదర్శుల సర్వీసు క్రమబద్దీకరణ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పనితీరును పర్యవేక్షించి క్రమ బద్దికరణకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతి అధికారి దేవరాజ్, డివిజనల్ పంచాయతి అధికారులు, పంచాయతి కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి గంగుల వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి

### రోప్ బ్రిడ్జి కింద కొట్టుకుపోయిన చెక్ డ్యాంల విషయం ప్రకటించాలి

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




కరీంనగర్, జులై 19 (మనం న్యూస్): రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ చేస్తోన్న వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయని కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అల్యుమినియం ఫ్రేములు అమ్ముకుంటారని, తీగల వంతెన మీద తీగలు అమ్ముకుంటారని చేసిన మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. బుధవారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరా చౌక్ వద్ద కూడలి అభివృద్ధి పేర మీరు చూపిస్తున్న ఖర్చు ఒకకోటి ముప్పై లక్షలు ఆ డబ్బులతో అల్యూమినియం ఫ్రేమ్‌లకు బదులు, బంగారు పూతతో ఫ్రేములు ఏర్పాటు చేయవచ్చన్నారు. రోప్ బ్రిడ్జి కింద కొట్టుకుపోయిన చెక్ డ్యాంల విషయంలో మంత్రి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. నగరంలో రోడ్లు వెడల్పు చేసింది కాంగ్రెస్ హయాంలోనే అని, బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరిట ఉన్న రోడ్లను కుదించి వేస్తోందన్నారు. నగరంలోని సర్కస్ గ్రాండ్‌కు చరిత్ర ఉండేదని దాన్ని కమర్షియల్ గా మార్చి, మల్టీ పర్పస్ స్కూలుకు ఆట స్థలం లేకుండా చేసిన ఘనత బిఆర్ఎస్‌దేనని ఎద్దేవా చేశారు. బాహ్యవలయం రోడ్లు, స్టేడియం, పాస్ పోర్ట్ కార్యాలయం కాంగ్రెస్ హయాంలో జరిగినవి కావా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో అండర్ గ్రౌండ్ పనులు జరిగిన నేపధ్యంలోనే స్మార్ట్ సిటీ హోదాకు అర్హత సాధించిందని, ఈ విషయాన్ని మరుగున పరిచి మంత్రి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. నగరం నడిబొడ్డున ఉన్న 49, 51 డివిజన్ లను నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సబబని, బిఆర్ఎస్‌లో ఆధిపత్య పోరుకు ప్రజలను బలి చేస్తున్నారని ఆరోపించారు. గత ముప్పై సంవత్సరాలుగా పాలకవర్గాల్లో ఉన్న వారే ఇప్పుడున్న మేయర్, మెజార్టీ కార్పొరేటర్లని, ఈ నేపధ్యంలో మంత్రి పేర్కొన్న అవినీతి కార్యకలాపాలకు వీరు కూడా బాధ్యులేనా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దన్న సింగ్, కుర్ర పోచయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, షబానా మహమ్మద్, ముల్కల కవిత, మామిడి సత్యనారాయణ రెడ్డి,షేక్ శేహెన్శ, అన్నే జ్యోతిరెడ్డి, నదీమ్, అష్రాఫ్ ఖురేషి, మహమ్మద్ భారీ, కమల్, తమ్మడి ఎజ్రా తదితరులు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ కార్మికులకు రెయిన్ కోట్‌ల పంపిణీ



కరీంనగర్, జులై 19 (మనం న్యూస్)ః వర్షాకాల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో పనిచేసే వివిధ విభాల ఉద్యోగులకు, కార్మిక సిబ్బందికి నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు బుధవారం రెయిన్ కోట్‌లను పంపిణీ చేశారు. నగరంలోని 33 వ డివిజన్ క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలోపలువురు కార్పొరేటర్లతో కలిసి హరితహారం సిబ్బంది, కార్మికులకు రేయిన్ కోట్ లను అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దాదాపు 8 లక్షల రూపాయల నిధులు వెచ్చించి 576 మందికి రెయిన్ కోట్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇంజనీరింగ్ మంచి నీటీ సరఫరా, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రానిక్, హరితహారం, పారిశుధ్యం, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ విభాల్లో పని చేసే ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులకు వీటిని అందిస్తోన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జంగిలి సాగర్, కాశెట్టి లావణ్య శ్రీనివాస్, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని

# యుఎస్‌పిసి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ఇల్లందకుంట, జులై 19 (మనం న్యూస్)ః కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ మండల నాయకులు సిహెచ్.వేణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. జులై 1వ తేదీ నుండి మధ్యంతర భృతి మంజూరు చేయాలని, వెంటనే పిఆర్‌సి. కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. మొదటి తేదీన వేతనాలు ఇవ్వాలని, ట్రెజరీల్లో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద నెలల తరబడి పెండింగ్ లో ఉన్న సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, జిపిఎస్, టిఎస్ జిఎల్ఐ క్లైములు, పెన్షనరీ బెనిఫిట్స్, పిఆర్సీ బకాయిలు తదితర బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. యుఎస్‌పిసి మండల నాయకులు ఎస్. సంపత్ మాట్లాడుతూ ఇహెచ్‌ఎస్ పథకాన్ని ఉద్యోగులపై భారం పడకుండా సమర్థవంతంగా అమలు చేయాలని, అన్ని యాజమాన్యాలు విద్యాసంస్థల్లోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో పాటు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం హడావుడిగా అప్‌గ్రేడ్ చేసిన పండిట్, పిఈటి పోస్టులపై నెలకొన్న వివాదాన్ని త్వరగా పరిష్కరించి వారికి న్యాయం చేయాలని, పర్యవేక్షణాధికారుల పోస్టులను అవసరం మేరకు మంజూరు చేసి రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని, పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ ను నియమించాలని, మౌలిక వసతులు కల్పించాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలని, జీఓ 317 అమలు కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్వంత జిల్లాలకు బదిలీ చేయాలని, బ్లాక్ చేయబడిన 13 జిల్లాల్లో మిగిలిపోయిన భార్యాభర్తలను ఒక దగ్గరకు చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనూ సిపిఎస్



రద్దు చేయాలని, 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామక ప్రక్రియ ప్రారంభమై ఆ తర్వాత నియామకాలు జరిగిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, విద్యలో కేంద్రీకరణ, వ్యాపారీకరణ, పెంచి పోషించేదిగా ఉన్న జాతీయ విద్యావిధానం – 2020ని రద్దు చేసి భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా లౌకిక, ప్రజాస్వామిక, శాస్త్రీయ విలువలతో కూడిన ప్రత్యామ్నాయ విద్యావిధానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల అధ్యక్షులు సిహెచ్.వేణు, ప్రధాన కార్యదర్శి ఎస్.సంపత్, ప్రధానోపాధ్యాయులు జి.సాంబయ్య, డిటిఎఫ్. జిల్లా కౌన్సిలర్లు జి.వెంకట్రాజం, ఎం.సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు బి.మారుతి ప్రసాద్,కె. నాగరాజు, కె. సత్యనారాయణ, ఎం.స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిధుల నియామకాల పేరుతో సీఎం కేసీఆర్ మోసం

## రాన్నున ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరి పోరు

## బహుజన రాజ్యాధికారం వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం

సుల్తానాబాద్, జూలై 19 మనం న్యూస్ ః నిధులు నియామకాల పేరుతో సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని బహుజన రాజ్యాధికారం వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని రానున్న ఎన్నికల్లో బహుజన బహుజన సమాజ్ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని బిఎస్పి చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం బహుజన రాజ్యాధికార యాత్ర లో భాగంగా హాజరైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు దుబ్బపల్లి వద్ద డిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల ఘనస్వాగతం పలికారు. వర్షంలోనూ బహుజన రాజ్యాధికారి యాత్రను కొనసాగించి శాస్త్రినగర్ సుల్తానాబాద్‌లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నిధులు నియామకాలు నీళ్ల పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను నట్టేట ముంచి మోసం చేశారని ధ్వజమెత్తారు. తొమ్మిది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదని 25 లక్షల మంది కౌలు రైతుల గురించి సీఎం కేసీఆర్ ఎందుకు మాట్లాడడం లేదని ధ్వజ మెత్తారు. పంట నష్టం ఇప్పిస్తానన్న సీఎం కేసీఆర్ ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు పంట నష్టపరిహారం ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. జీవో 46 ను సవరించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ మనవడు హిమాన్స్ తనకు ఇచ్చిన ప్యాకెట్ మనీ 40 లక్షలతో పాఠశాలను బాగు చేయిస్తున్నాడని సీఎం కేసీఆర్ ఏ ఒక్క పాఠశాలలో ఇంతవరకు సందర్శించిన దాఖలాలు లేవని ధ్వజమెత్తారు. సుల్తానాబాద్ పట్టణంలో పారుపల్లి వైకుంఠపతి విగ్రహాన్ని చేస్తానని ఎందుకు ఏర్పాటు చేయడం లేదని సుల్తానాబాద్ పరిసరాల ప్రాంతంలో ఉన్నటువంటి రైస్ మిల్లులలో ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చిన కార్మికులతో స్థానికంగా ఉండే కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఎద్దేవా వేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ,బీసీ,ఎస్టీ,కార్పొరేషన్ లకు నిధులు మంజూరు చేయక ఎస్సీ,బీసీ,ఎస్టీలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గం లో జరిగే ఇసుక మాఫియా కు సీఎం కేసీఆర్‌కు దగ్గర సంబంధాలు ఉన్నాయని కమిషన్లు కూడా వెళ్తున్నాయని ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. సుల్తానాబాద్ పట్టణంలో డబుల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం మధ్యలోనే నిలిపివేసి



దాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవని తద్వారా లబ్ధిదారులు నిరుపేదలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు కావస్తున్న 10 శాతం ఉన్నటువంటి అగ్రవర్ణాలు అధికారంలోకి ఉంటూ 90 శాతం ఉన్నటువంటి బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలను అణగదొక్కుతున్నారని రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజన జెండా ఎగరవేస్తేనే అన్ని వర్గాలు మతాలు కులాలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ బలంగా ఉందని బిఎస్సీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం సుల్తానాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ ఉద్యమకారులు పారుపల్లి వైకుంఠపతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య జోనల్ మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత,జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్నగౌడ్, జిల్లా ఇంచార్జ్ బాల కళ్యాణ్ పంజా,మొలుమూరి చంద్రశేఖర్,జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు,ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్,జిల్లా ప్రధానకార్యదర్శి ఇరికిల్ల రాజనర్సయ్య, జిల్లా కోశాధికారి గడ్డం శేషాద్రి,అడ్వైజర్ వరకిల్ల మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాంపల్లి బాబు, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దాసరి ఉష,అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, అసెంబ్లీ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,కోశాధికారి ఎండి రియాజ్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ కల్వల శోభ,ఆముదల అరుణ,సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్,సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు తోట మధు,వివిధ మండలాల అధ్యక్షులు మహిళా కన్వీనర్లు సెక్టార్ కమిటీ సభ్యులు బూత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిధుల నియాయకాల పేరుతో సీఎం కేసీఆర్ మోసం

**- రాన్నున ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరి పోరు**

**- బహుజన రాజ్యాధికారం వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం**

సుల్తానాబాద్, జూలై 19 మనం న్యూస్ : నిధులు నియామకాల పేరుతో సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని బహుజన రాజ్యాధికారం వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని రానున్న ఎన్నికల్లో బహుజన బహుజన సమాజ్ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని బిఎస్పి చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా హాజరైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు దుబ్బపల్లి వద్ద డిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల ఘనస్వాగతం పలికారు. వర్షంలోనూ బహుజన రాజ్యాధికారి యాత్రను కొనసాగించి శాస్త్రినగర్ సుల్తానాబాద్‌లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నిధులు నియామకాలు నీళ్ల పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను నట్టేట ముంచి మోసం చేశారని ధ్వజమెత్తారు. తొమ్మిది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదని 25 లక్షల మంది కౌలు రైతుల గురించి సీఎం కేసీఆర్ ఎందుకు మాట్లాడడం లేదని ధ్వజమెత్తారు. పంట నష్టం ఇప్పిస్తానన్న సీఎం కేసీఆర్ ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు పంట నష్టపరిహారం ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. జీవో 46 ను సవరించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ మనవడు హిమాన్స్ తనకు ఇచ్చిన ప్యాకెట్ మనీ 40 లక్షలతో పాఠశాలను బాగు చేయిస్తున్నాడని సీఎం కేసీఆర్ ఏ ఒక్క పాఠశాలలో ఇంతవరకు సందర్శించిన దాఖలాలు లేవని ధ్వజమెత్తారు. సుల్తానాబాద్ పట్టణంలో పారుపల్లి వైకుంఠపతి విగ్రహాన్ని చేస్తానని ఎందుకు ఏర్పాటు చేయడం లేదని సుల్తానాబాద్ పరిసరాల ప్రాంతంలో ఉన్నటువంటి రైస్ మిల్లులలో ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చిన కార్మికులతో స్థానికంగా ఉండే కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఎద్దేవా వేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ,బీసీ,ఎస్టీ,కార్పొరేషన్ లకు నిధులు మంజూరు చేయక ఎస్సీ,బీసీ,ఎస్టీలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే





నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గం లో జరిగే ఇసుక మాఫియా కు సీఎం కేసీఆర్‌కు దగ్గర సంబంధాలు ఉన్నాయని కమిషన్లు కూడా వెళ్తున్నాయని ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. సుల్తానాబాద్ పట్టణంలో డబుల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం మధ్యలోనే నిలిపివేసి దాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవని తద్వారా లబ్ధిదారులు నిరుపేదలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు కావస్తున్న 10 శాతం ఉన్నటువంటి అగ్రవర్ణాలు అధికారంలోకి ఉంటూ 90 శాతం ఉన్నటువంటి బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలను అణ గదొక్కుతున్నారని రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజన జెండా ఎగరవేస్తేనే అన్ని వర్గాలు మతాలు కులాలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ బలంగా ఉందని బిఎస్సీ చీప్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం సుల్తానాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ ఉద్యమకారులు పారుపల్లి వైకుంఠపతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య జోనల్ మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత,జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్నగౌడ్, జిల్లా ఇంచార్జ్ బాల కళ్యాణ్ పంజా,మొలుమూరి చంద్రశేఖర్,జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు,ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్,జిల్లా ప్రధానకార్యదర్శి ఇరికిల్ల రాజనర్సయ్య, జిల్లా కోశాధికారి గడ్డం శేషాద్రి,అడ్వైజర్ వరకిల్ల మల్లేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు కాంపల్లి బాబు, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దాసరి ఉష,అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, అసెంబ్లీ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,కోశాధికారి ఎండి రియాజ్,అసెంబ్లీ మహిళా కన్వీనర్ కల్వాల శోభ,ఆముదల అరుణ,సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్,సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు తోట మధు,వివిధ మండలాల అధ్యక్షులు మహిళా కన్వీనర్లు సెక్టార్ కమిటీ సభ్యులు బూత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**మంచిర్యాల జిల్లా:** మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, నస్పూర్, హాజిపూర్, లక్షేటిపేట్, దండెపల్లి, జన్నారం, కోటపల్లి, వేమనపల్లి, జైపూర్, భీమారం, కన్నెపల్లి, నెన్నెల్, భీమిని, తాండూర్, కాసిపేట,

**ఆసిఫాబాద్ జిల్లా:** కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాలా, చింతలమానెపెల్లి, పెంచికలపేట్, బెజ్జూరు, దహేగాం, రెబ్బెన. వాంకిడి, జైనూర్, కెరమెరి, సిప్పూర్(యు), తిర్యాని.

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**నిర్మల్ జిల్లా:** నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

**ఆదిలాబాద్ జిల్లా:** అదిలాబాద్, బోథ్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నం:
సెల్ : 96666 99086, 83339 98076


# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

**కలెక్టర్ యాస్మిన్ బాషా**




జగిత్యాల, జులై 19 (మనం న్యూస్): జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పేర్కొన్నారు. ప్రమాదాల కారణంగా వైకల్యం కలుగకుండా, ప్రాణహానికి ఆస్కారం లేకుండా రోడ్డు భద్రతా చర్యలను అమలు చేయాలని అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఎగ్గడి భాస్కర్‌తో కలిసి జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు కండిషన్ లో లేకపోవడం, సైనేజ్ బోర్డు లు, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్ లు లేకపోవడం వల్ల అక్కడక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ శాఖలు అలాంటి ప్రదేశాలను గుర్తించి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలను చైతన్యం చేసేందుకు పోలీస్, రవాణా శాఖ అధికారులతో చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. పట్టణాల్లో సరిపడే పార్కింగ్ ప్రదేశాలు లేక అక్కడక్కడ రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేసే పరిస్థితులు ఉన్నందున వెంటనే పార్కింగ్ ప్రదేశాలను మున్సిపల్ అధికారులు గుర్తించాలన్నారు. జిల్లాలో ఏదైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసరంగా స్పందించేందుకు వీలుగా జిల్లా ఏరియా ఆసుపత్రి, ప్రాంతీయ వైద్యశాలలో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని సంబంధిత ఆసుపత్రుల పర్యవేక్షణ అధికారులను ఆదేశించారు. హైవేలలో ప్రమాదాలు జరిగినప్పుడు ఆయా ప్రాంతాల్లోని దాబాలు, గ్రామాలకు దగ్గర్లో ఉన్న హాస్పిటల్ వివరాలు తెలిసే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డిజిపి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా స్థాయిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ట్రాఫిక్ అనాలసిస్ బ్యూరోను ప్రారంభించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేస్తూ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందని అందులో భాగంగా పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి, ధాబాలో పనిచేసే వారికి, యూత్ ,విలేజెస్, కి ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ పై అవగాహన కలిగించాలని అధికారులకు సూచించారు. జిల్లా లో ఉన్న 55 ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివరణ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిఎస్ఆర్టిసి రీజనల్ మేనేజర్ చందర్రావు, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ చంద్రబాబు నాయక్, డిఎంహెచ్ఓ శ్రీధర్, ఆర్టీవో వంశీధర్, డీఎస్పీలు వెంకట్ స్వామి, శ్రీనివాస్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, పోలీస్ శాఖల అధికారులు, రోడ్ సేఫ్టీ ఇంజనీర్లు పాల్గొన్నారు.